## సాంఘిక శాస్త్రం నమూనా ప్రశ్నాపత్రం-1
## పేపర్-2

**10వ తరగతి** **మార్కులు: 40**

**సమయం: 2.45గం.లు**

**సాధారణ సూచనలు:**

i. ఈ ప్రశ్నపత్రంలో మూడు (i,ii,iii) సెక్షన్‌లున్నాయి.

ii . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

iii. సెక్షన్-iii లో అంతర్గత వెసలుబాటు కలదు.

iv. మీకివ్వబడిన 2.45ని. సమయంలో 15ని. సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడింది.

### పార్ట్-ఎ విభాగం-1

7 × 1 = 7మా

సూచనలు:

i .అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.


ii . ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

iii. సమాధానం 1 లేదా 2 వాక్యాలలో రాయండి.

1. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణాలేవి?
2. లౌకిక రాజ్యం అనగానేమి?
3. హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఎవరు ఎందుకు చేశారు?
4. రాజ్యాంగంలోని మౌలిక విలువలు ఏవి?
5. పంచశీల అనగానేమి? (లేదా) ఐక్యరాజ్యసమితి యొక్క ఏవేని రెండు ఉద్దేశ్యాలు రాయుము.

కింది పటాన్ని పరిశీలించి 6, 7 ప్రశ్నలకు సమాధానాలు రాయండి

6. ప్రక్కనున్న పటంలో ఒకప్పటి హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రాంతాలు ఇప్పుడు ఏఏ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి?




పటం 1 : రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే పటం.

7. భారతదేశంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఏది? అది ఎప్పుడు ఏర్పడింది.

విభాగం – 2 $6 \times 2 = 12$మా

సూచనలు:

i . అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

iii. సమాధానం 4లేదా5 వాక్యాలలో రాయండి.

8. ప్రపంచ శాంతి పరిరక్షణ కొరకు యుద్ధాలను నివారించడానికి కొన్ని పరిష్కారాలు సూచించండి.

9. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఏయే మౌలిక ఆదర్శాలు పొందుపరచబడ్డాయి.

10. భారతదేశ అవుట్‌లైన్ పటం గీసి గోదావరి నది వ్యవస్థను గుర్తించండి?

11. మీకివ్వబడిన యూరప్ పటాన్ని పరిశీలించి చేరొక రెండు అక్ష రాజ్యాలు, మిత్ర రాజ్యాల పేర్లు రాయండి.

12. పర్యావరణ పరిరక్షణ కొరకు ఏదైనా నాలుగు నానాదాలు రాయండి.

13. నిరక్షరాస్యత ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో మీ అభిప్రాయాన్ని తెలపండి.

www.sakshieducation.com

విభాగం-3 $4 \times 4 = 16$మా

సూచనలు:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు

iii. సమాధానం 8 లేదా 10 వాక్యాలలో రాయండి.

iv. ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు కలదు. ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయుము.

14. ఎ. భారత రాజ్యాంగ నిర్మాతలు భారతీయ సమాజం అసమానతలు, అన్యాయం,లేమి వంటి సమస్యలను ఎదుర్కొంటోందనీ ఆర్థిక దోపిడీకి పాల్పడిన వలస పాలకుల విధానాలకు బలి అయిందనీ గుర్తించారు. కాబట్టి అభివృద్ధితో పాటు సామాజిక మార్పుకి కూడా రాజ్యాంగం దోహదం చేయాలని గుర్తించారు. గత రాజకీయ. సామాజిక నిర్మాణాన్ని తిరస్కరించి ముందుకు కదులుతూ, తనకు తాను కొత్త వస్త్రాలను రూపొందించుకుంటున్న దేశానికి రాజ్యాంగ సభ ప్రాతినిధ్యం వహిస్తున్నట్టుగా జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

(లేదా)

బి. స్థానిక స్వపరిపాలనలు రాజ్యాంగ గుర్తింపునిస్తూ 1992వ సంవత్సరంలో పి.వి.నరసింహారావు ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది. 73వ రాజ్యాంగ సవరణ గ్రామస్థాయిలో స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వాలను కల్పించగా 74వ రాజ్యాంగ సవరణ పట్టణ, నగరాలకు వాటి స్థాయిలో ప్రభుత్వాలను సార్వత్రిక వయోజన ఓటింగ్ ద్వారా మొట్టమొదటి సారి ఎన్నుకున్నారు. మొత్తం స్థానాలలో మూడింట ఒక వంతు (1/3వంతు) స్థానాలను స్త్రీలకు కేటాయించారు. షెడ్యూలు కులాలు, జాతులకు కూడా కొన్ని స్థానాలను రిజర్వు చేశారు.


15.

ఎ) తెలంగాణలోని ప్రజల ఆకాంక్షలు, అనుభవాల ఆధారంగా అన్ని వర్గాల ప్రజల మనోభావాలు గౌరవించేందుకు ఎలాంటి చర్యలు సూచిస్తావు?

(లేదా)

బి) కేవలం సైనిక ఒప్పందాల నేపథ్యంలోనే కాకుండా ఆర్థిక విధానాల నేపథ్యంలో కూడా అలీనోద్యమం ఎర్పడింది. దీన్ని సమర్థింపుము.

16. ఎ)




పై నున్న యుద్ధ మరణాల గ్రాఫ్‌ను పరిశీలించి 1500–1999మధ్య జరిగిన మరణాలను విశ్లేషించుము.

(లేదా)

బి)




1) 1989–1990 అధికారంలో ఉన్న పార్టీ ఏది?
2) ఎన్‌డిఎ అనగా విస్తరించుము.
3) 1989–1990మధ్యలో సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన పార్టీలేవి?

www.sakshieducation.com

4) 1998–2004లో సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతునిచ్చిన టిడిపి పార్టీ ప్రస్తుతం ఏ రాష్ట్రంలో అధికారంలో ఉంది.

5) సంకీర్ణ ప్రభుత్వం అనగా ఏమిటో 1 లేదా 2 వాక్యాలలో రాయుము.

17. కింద ఇవ్వబడిన ప్రాంతాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

1) ఇండోనేషియా 2) ఎర్ర సముద్రం

3) పనామా కాలువ 4) రాడిక్లిప్ రేఖ

(లేదా)

బి) 1) అట్లాంటిక్ మహాసముద్రం

2) ఈజిప్ట్

3) హిరోషిమా నాగసాకీలు ఉన్న దేశం

4) అంటార్కిటికా ఖండం

www.sakshieducation.com

పార్ట్ –బి 5 మా

సమయం: 30 నిమిషాలు

సూచనలు:

i. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii. ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

iii. ప్రతి ప్రశ్నకు నాలుగు (ఎ, బి, సి, డి) సమాధానాలు ఇవ్వబడినాయి. సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయుము.

1. వర్సెయిల్స్ ఒప్పందం ఫలితంగా ఏర్పడిన మొదటి అంతర్జాతీయ సంఘం?
   ఎ) అంతర్జాతీయ వ్యాపార సంస్థ బి) ఐక్యరాజ్యసమితి
   సి) నానాజాతి సమితి డి) పైవేవీ కావు
2. అన్నింటికంటే బలమైన జాతికి ప్రపంచాన్ని ఓడించే హక్కు ఉందని అన్నవాడు?
   ఎ) హిట్లర్ బి) లెనిన్
   సి) ముస్సోలిని డి) నెపోలియన్
3. సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా అన్న జాతీయ సమైక్యతా గీతం రాసిన ఉర్దూ కవి ఎవరు?
   ఎ) చౌదరీ రెహ్మత్ ఆలి బి) మహ్మద్ ఆలి జిన్నా
   సి) మహ్మద్ ఇక్బాల్ డి) సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
4. రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలు చేసే అధికారం కలిగిన వారు?
   ఎ) సుప్రీంకోర్టు బి) రాష్ట్రాలు
   సి) కేంద్రం డి) హైకోర్టు
5. పంచశీల ఒప్పందం ఈ దేశాలకు సంబంధించింది?
   ఎ) ఇండియా– చైనా బి) ఇండియా– పాకిస్తాన్
   సి) ఇండియా– ఇంగ్లాండ్ డి) ఇండియా – రష్యా
6. మహాత్మాగాంధీ ఏ దేశంలో న్యాయశాస్త్రం పట్టా పొందారు?
   ఎ) ఇండోనేషియా బి) ఉత్తర అమెరికా
   సి) దక్షిణ అమెరికా డి) యుగోస్లావియా
7. బంగ్లాదేశ్ విషయంలో పాకిస్తాన్‌తో యుద్ధం?
   ఎ) 1972 బి) 1971
   సి) 1973 డి) 1970

www.sakshieducation.com

8. అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి వ్యక్తి?

ఎ) నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ బి) పుతిన్

సి) యుధాంట్ డి) యూరి గగారిన్

9. తెలంగాణ ఉద్యమంలో ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించారు?

ఎ) జెఎన్‌టియు

బి) కాకతీయ విశ్వవిద్యాలయం

సి) ఉస్మానియా విశ్వవిద్యాలయం

డి) శాతవాహన విశ్వవిద్యాలయం

10. నాకొక కల ఉంది...... అన్న చారిత్రాత్మక ఉపన్యాసం చేసిన వారు

ఎ) సుభాష్ చంద్రబోస్ బి) డా.మార్టిన్ లూథర్ కింగ్

సి) భగత్ సింగ్ డి) కార్ల్ మార్క్స్

www.sakshieducation.com